**ఈ క్రింది 3 పద్యములు రోజు చదువుకొనుటవలన హింసా పాపము నశిస్తుంది.**

19. **అన్యమాంసమున నిజాంగమాంసంబు బోషింతు ననుటకంటె జెట్టలేదు**
**మాంసభక్షణంబు మానుటకంటెను, మేలు లేదు కర్మజాలకమున**

**తా॥** ఇతర జీవుల మాంసముతో తన రక్తమాంసములను పోషించుకోవడం మహాపాపం. మాంసాహారం మానడం ఎంతో గొప్ప పని.

20. **మాంసభక్షణ దోషంబు మాను దాన,**
**మహిమ ననుటయు మాంసంబు మఱి భుజింప**
**కున్న జూవె; ధర్మము లెవ్వియును దలంప,**
**దయక సదృశంబులే? కురుధరణినాథ**

**తా॥** మాంసము తినడం వల్ల వచ్చే పాపం, దానముల వలన తొలగుతుంది. కాకపోతే దానము చేసి పాపం పోగొట్టుకున్న తరువాత మరల మాంసాహారం స్వీకరింపరాదు.

21. దానమును దపంబు ధర్మంబు యజ్ఞంబు, శౌచ మంత్రతంత్రసత్యములను
బుధులహింస రూపములు గాగ జెప్పుట నెల్లకల్మి సుమ్మహింస కలిమి

**తా॥** దానం, ధర్మం, తపస్సు, యజ్ఞం, పరిశుద్ధత, మంత్రం, అనుష్ఠానం, సత్యం ఇవన్నీ అహింస యొక్క రూపాలే. అహింస సకల శుభములకు నిలయము.

22. పుష్పాలు దేవతలకు మనస్సులు. అందుకే పూలను సుమనస్సులు అంటారు. వీటితో పూజిస్తే మనకు మంచి మనస్సు కలుగుతుంది. పూలతో పూజిస్తే మనుష్యులకు కోర్కెలు తీరుస్తారు. కనుక దేవతలు కూడా సుమనస్సులు అనబడ్డారు.

23. ఎఱ్ఱపూలు, ముళ్ళ చెట్ల పూలు, బాగా ఘాటైన వాసన ఉండే పూలు అభిచారిక పూజలలో వాడతారు. ఇవి భూతాలకు, రాక్షసులకు ప్రీతికరమైనవి.



శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీగణేశ శారదా గురుభ్యో నమః






దక్షిణామ్నాయ శృంగేరీ శారదా పీఠాధీశ్వరులు, జగద్గురువులు

**శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామివారి మరియు తత్కరకమల సంజాతులు**

**శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీమహాస్వామి వారి దివ్యానుగ్రహ ఆశీస్సులతో..**



**"ప్రణవ పీఠాధిపతి"**

**బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారిచే**

**ది. 07-06-2017 బుధవారం నుండి**

**ది. 30-07-2017 ఆదివారం వరకు**

**(54 రోజులు)**

# సంపూర్ణ మహాభారతం

**ప్రవచనము సందర్భముగా అందజేయ బడుచున్న**

**అక్షర యజ్ఞప్రసాదము**

**శ్రీ శారదా పరమేశ్వరీ దేవస్థానం**

**సంపత్‌నగర్, గుంటూరు. ఫోన్ : 6585444**

**1. మాతాపిత్రోః గురూణాంచ పూజా బహుమతా మమ**
**ఇహయుక్తో నరో లోకాన్ యశశ్చ మహదశ్నుతే**
**ఏతఏవత్రయా వేదాః ఏతఏవత్రయోగ్నయః ॥ -శాంతిపర్వం**

**తా॥** తల్లి, తండ్రి, గురువు - ఈ ముగ్గురూ, త్రిలోకాలు, ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం అని పిలువబడే మూడు వేదాలు, మూడు అగ్నులతో సమానులు. కనుక వీరిని భక్తితో పూజించినవారు ఇహపరాలు రెండూ పొందుతారు.

**2. లక్ష్మీదేవి ఈ క్రిందిస్థానాలలో ఉంటుంది.**

నిత్యం సత్యం పలికేవారిలో, శుచిగా ఉండేవారిలో, ఆహారనియమాలు పాటించేవారిలో, గురుభక్తి కలిగి ఉన్నవారిలో, ఏ పనినైనా సమర్థతతో చేసేవారిలో, విజ్ఞానం, తపస్సు, దానం చేసే వారిలో ఇంద్రియ నిగ్రహం కలిగిన వారిలో ఉంటుంది.

**3. ఆగమోక్త కర్మ మాచరింపమియు, నిషిద్ధమైన దాని జేయుటయును**
**ప్రాజ్ఞజనులు ధరణిపాలవరేణ్య ! చెప్పుదురు పాపములుగ బోధ్యతతికి**

**తా॥** వేదములలో చెప్పిన పనులు చేయకపోవడం, వేదములు వద్దన్న పనులు చేయడం, మహాపాపాలని, మునులు చెప్పారు.

**4. స్తేయం కుర్వంశ్చ గుర్వర్థం ఆపత్సు ననిషిధ్యతే (శాంతిపర్వం)**

**తా॥** అత్యావశ్యక స్థితిలో గురువుల కోసం, దొంగతనం చేయడం పాపం కాదు. గురువుల కోసం ఏమైనా చేయవచ్చు. ఆపదలందు దొంగతనం దోషము కాదు.

**5. ఇవుల నేదు దరంబుల, నవుల నేదు, దరములను, బిత్రువర్గంబు, వరుదు గంగ**
**నాడి శుచి జేయు జూచిన యంతమాత్ర బాచువాఙ్మనః కాయజపాపతతుల**

**తా॥** గంగలో స్నానం చేస్తే ఇటు ఏడు తరాలు, అటు ఏడు తరాలు, కలిపి పదునాలుగు తరాల పిత్రుదేవతలు తరిస్తారు. గంగను చూచినంత మాత్రాన వాక్కు తోటీ, మనస్సు తోటీ, శరీరంతోటీ చేసిన పాపాలు పోతాయి.



**6. విను గంగ గంగ యనుకీర్తనములతో నొండు నీట దగమునిగిన య జ్జనులు దురితముల దొలఁగుదురని యార్యులు చెప్ప విందు నంచిత చరితా**

**తా॥** గంగకి వెళ్ళలేనివారు, ఏ నీటిలో స్నానం చేసినా గంగ, గంగ, గంగ అని 3 సార్లు తలచుకుంటే గంగా స్నానము చేసిన ఫలితం పొందుతారు.

7. పిత్రుపూజ, దైవపూజ కన్నా శ్రేష్ఠం.
8. పిత్రుదేవతల ప్రీతి కొరకు ప్రతి అమావాస్య తిథినాడు భక్తితో పిండ ప్రదానం ఇంట్లోగాని, నదీతీరంలో గాని, క్షేత్రంలో గాని చేయాలి.
9. శ్రాద్ధానికి కృష్ణపక్షం, అపరాహ్ణం సమయం మంచివి.
10. శ్రాద్ధానికి కృష్ణపక్షంలో పాడ్యమి, దశమి, చతుర్దశీ తిథులు పనికిరావు.
11. శ్రాద్ధాలకు నువ్వులు, పాయసం, నేయి శ్రేష్ఠములు.
12. దర్భలు లేని శ్రాద్ధం పనికిరాదు.
13. శ్రాద్ధము నందు విడిచిపెట్టవలసిన పదార్థములు- మునగ, ఉల్లి, అడవిమునగ, సొరకాయ, మలినమైన ఉప్పు, నల్లజీలకఱ్ఱ, కరివేప, ఇంగువ, దోస
14. శ్రాద్ధం జరుగుచోట కుక్క, బయట ఉన్న స్త్రీ, వ్యసనపరుడు ఉండరాదు.
15. పిత్రుదేవతలకు శ్రాద్ధం పెట్టేటప్పుడు ఎట్టి పరిస్థితులలోను నేరేడు పండు వాడరాదు.
16. శ్రాద్ధ కాలములో గొడుగు, చెప్పులు దానం ఇవ్వటం చాలా మంచిది.
17. శ్రాద్ధ కాలములో కర్త, భోక్త ఎట్టి పరిస్థితులలో కోపగించరాదు.
18. నదీతీరము, సముద్రతీరము, బదరీ, గయా వంటి క్షేత్రాలు శ్రాద్ధానికి ఉత్తమ స్థలాలు.